వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక తోడ్పాటు


మహిళలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


హాజరైన మహిళలు

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: టీడీపీ హయాంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన పొదుపు సంఘాల మహిళలను రుణ విముక్తులను చేసి వారికి ఆర్థిక తోడ్పాటు అందించేదుకు వైఎస్సార్ ఆసరా పథకం అండగా నిలిచిందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. పుట్టపర్తి పట్టణంలో సాయి ఆరామం పక్కన ఉన్న ఆవరణలో కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మున్సిపాలిటీ, పుట్టపర్తి రూరల్ పరిధిలో ఉన్న పొదుపు సంఘాల మహిళలకు మూడవ విడత వైఎస్సార్ ఆసరా ద్వారా గురువారం రూ.18,55,50,140 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు పొదుపు మహిళలకు రుణాలు రద్దు చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేశారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో, పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాటకు సీఎం వైఎస్ జగన్ కట్టుబడి పొదుపు సంఘాల మహిళలకు రుణాలు మాఫీ చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సుపరిపాలనను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా అగ్రీ అడ్వైజరీ చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, ఎంపీపీలు ఏ.వి రమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గాయిత్రీ, జెడ్పీటీసీ మెంబర్లు శ్రీలత, గంగాదేవి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, డీసీసీబి జిల్లా డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, కన్వీనర్లు నరసారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ విప్ సాయిగీత, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి పాల్గొన్నారు.

ఓడీ చెరువు: ఓడీ చెరువు మండల కేంద్రంలోని జీవన్‌జ్యోతి ఆశ్రమ పాఠశాల నియోజకవర్గంలోని ఓడీ చెరువు, అమడగూరు, నల్లమాడ మండలాల్లోని మహిళ సంఘాలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఓడీ చెరువు మండలంలోని 704 సంఘాలకు రూ. 5.26 కోట్లు, అమడగూరు మండలంలోని 448 సంఘాలకు రూ.3.20 కోట్లు, నల్లమాడ మండలంలోని 569 సంఘాలకు రూ.4.09 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాల స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎంపీడీఓ పోలప్ప, తహసీల్దార్ శ్రీధర్, ఏసీ రామ్మోహన్, ఏపీఎం రమణప్ప, ఎంపీపీలు ఫర్వీన్‌బాను, ప్రసాద్‌రెడ్డి, సునితాబాయి, జెడ్పీటీసీలు కుర్లి దామోదర్ రెడ్డి, కవితారెడ్డి, కన్వీనర్లు రాజునాయుడు, సూర్యనారాయణరెడ్డి, కుళ్లాయనాయక్, వేణుగోపాల్ గౌడ్, టౌన్ కన్వీనర్లు కోళ్ల కృష్ణారెడ్డి, సుధాకర్‌రాజు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, అగ్రిబోర్డు మండల చైర్మెన్ లక్ష్మిరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎద్దుల వెంకటరంగారెడ్డి, మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి


హాజరైన మహిళలు

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక గీతా మందిరంలో గురువారం మండలంలోని 575 సంఘాలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా కింద రూ.4.18 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో పొదుపు మహిళలకు 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటికే మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. టీడీపీ హయాంలో చంద్రబాబు డ్వాక్రా సంఘాల మహిళలకు రుణ మాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని చంద్రబాబు తన అనుకూల ఎల్లో మీడియాలో అసత్య కథనాలను రాయిస్తూ రాక్షసానందాన్ని పొందుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తనయుడు నారా లోకేశ్ పాదయాత్రలో ప్రభుత్వ పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. లోకేశ్ అబద్ధపు మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రామలక్ష్మమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనందరెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, యూసుఫ్, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుమియా, జొన్నా సుజాత, డైరెక్టర్ ఆదిమూర్తి, జెసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, అగ్రీ అడ్వైజర్ ముస్తఫా, మాజీ సర్పంచులు రవికుమార్‌రెడ్డి, అక్బర్ నాయకులు డాక్టర్ శంకర పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహిళల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ

కొత్తచెరువు: వైఎస్సార్ ఆసరా కింద మండల వ్యాప్తంగా 746 డ్వాక్రా సంఘాల్లోని 7,732 మంది మహిళలకు రూ.6 కోట్ల 34 లక్షలు వారి కాతాల్లోకి జమ చేసినట్లు ఏపీఎం నాగేంద్ర తెలిపారు.

కేతిరెడ్డిపై ఆరోపణలు తగదు

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని రేగాటిపల్లి సర్పంచ్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అప్పిరెడ్డిగారి సురేష్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనసేన నాయకుడు చిలకం మధుసూధన్‌రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. చిలకం మధుసూదన్‌రెడ్డి రేగాటిపల్లిలో, ధర్మవరంలో చేసిన అరాచకాలు అందరికీ తెలుసున్నారు. ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా గరుడోత్సవం


గరుడ వాహనంపై శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి

ధర్మవరం అర్బన్: పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం గరుడోత్సవాన్ని నిర్వహించారు. గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవస్వామి కొలువుదీరి పురవీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చారు.

కార్మికుడు ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శివానగర్‌కు చెందిన చేనేత కార్మికుడు మహేష్ అప్పుల బాధ తాళలేక గురువారం శాంతినగర్ సమీపంలోని గ్యాస్ గోడౌన్ వద్ద పురుగులమందు తాగాడు. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

అప్పల బాధతో ఆత్మహత్య

తాడిమర్రి: అప్పుల బాధ తాళలేక మండలంలోని దాడితోట గ్రామానికి చెందిన నొసం రామిరెడ్డి(44) అనే రైతు గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు రామిరెడ్డి తనకున్న 1.22 ఎకరాల్లో టమాట పంట సాగు చేశాడు. పెట్టుబడులకు రూ.80వేలు ఖర్చు చేశాడు. పంట చేతికందకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. ఐదేళ్ల నుంచి రూ.3.50 లక్షల వరకు అప్పులు చేశాడు. ఏపీజీబీ బ్యాంక్‌లో రూ.1.80వేల పంట రుణం ఉది. అప్పులు తీర్చలేక బుధవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని అనంతపురం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు.

అభివృద్ధి పనులపై చర్చ

ఓడీ చెరువు: ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సమావేశం జరిగింది. ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మండలంలో అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. వాటిని సత్వరం పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. లోఓల్టేజ్ సమస్య లేకుండా చూడాలని ఏఈ రామసురారెడ్డికి సూచించారు. ఎంపీడీఓ పోలప్ప, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, జేఈ దీపికారెడ్డి పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి అర్బన్: దారుల్ ఉలూం పుర్ఖానియా మదరసాలో గురువారం ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సిద్దారెడ్డి, కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ పాల్గొన్నారు. అల్లా చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు.

మా నమ్మకం నువ్వే జగన్

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ప్రచార కిట్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బుక్‌లెట్, సామగ్రిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రజలతో మమేకమయ్యేందుకు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించే విధంగా నిర్వహించనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రచార కిట్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం పట్టణంలోని శివానగర్‌లోని తిక్కస్వామి గుడి నుంచి మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరై ప్రజలకు సంక్షేమాన్ని వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: ' మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి గురువారం మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఎన్పీకుంట: మండలంలోని పది సచివాలయాల గృహసారథులు, సచవాలయ కన్వీనర్లతో ఎంపీపీ ఈటి రాము, జేసిఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి అవగాహనా సదస్సులు నిర్వహించారు.

నల్లమాడ: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి రెడ్డిపల్లిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం చుట్టనున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డిపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి గురువారం గొడ్డువెలగల, కటారుపల్లి, గాండ్లపెంట గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ వలంటీరు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నల్లచెరువు: జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లను గురువారం ఎంపీపీ రమణారెడ్డి ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, జెసీఎస్ కన్వినర్ రాజశేఖర్, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి,యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మెన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి పాల్గొన్నారు.

కదిరి టౌన్: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై కదిరి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డు సచివాలయాల వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా, జేసీఎస్ పట్టణ కన్వీనర్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, సాధిక్, జిలాన్, దాదాపీర్ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: 'జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ పోసర్టర్లను ఎంపీపీ అంజలీ, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, వైఎ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ఆవిష్కరించారు.

ఉత్సాహంగా రాతి దూలం పోటీలు


రాతి దూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

తాడిమర్రి: స్థానిక శ్రీలక్ష్మి తారమ చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డీసీఎంఎస్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రాతి దూలం లాగుడు పోటీలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. తాడిమర్రి మండలం గుడ్డంపల్లికి చెందిన బ్యాళ్ల సురేంద్ర ఎడ్లు 3,229 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. వైఎస్సార్ జిల్లా వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డి పల్లికి చెందిన నీలంగారి తారకరెడ్డి ఎడ్లు ద్వితీయ స్థానంలో, వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం సంగటపల్లి గ్రామానికి చెందిన పార్ల సుబ్బారెడ్డి వృషభాలు తృతీయ స్థానంలో, అనంతపురం జిల్లా యల్లనూరు మండలం చిలమకూరు గ్రామానికి చెందిన పుట్లూరు సుదర్శనం వృషభాలు నాలుగో స్థానంలో నిలిచాయి. వృషభాల యజమానులకు వరుసగా రూ,35వేలు, రూ,30వేలు, రూ,25వేలు, రూ,20వేలునగదు బహుమతిని డీసీఎంఎస్ చైర్మెన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి అందించారు. 5,6,7 స్థానాలలో నిలిచిన వృషభాలకు రూ,15 వేలు, రూ,10వేలు, రూ,5వేలను అందజేశారు. తాడిమర్రి, బత్తలపల్లి ఎస్ఐలు డి.లక్ష్మీనారాయణ, శ్రీ హర్ష భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చెక్‌డ్యాం పనుల పరిశీలన

బత్తలపల్లి: అప్పరాచెరువు సమీపంలోని సంఘమేశ్వర క్షేత్రం వద్ద చిత్రావతి నదిపై రూ.1.65 కోట్లతో ఆర్డీటీ సహకారంతో చేపట్టిన కమ్ చెక్‌డ్యాం నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి గురువారం పరిశీలించారు. పనులను ఆర్డీటీ ఎకాలజీ అసిస్టెంట్ టెక్నికల్ డైరెక్టర్ మురళినాథ్, ఎస్ఎంఎస్‌లు బాషా, గౌస్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెలాఖరులోపు పనులు చేయాలని సూచించారు.

కేంద్రానిది నిరంకుశ పాలన

ధర్మవరం: కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై ఈనెల 14 నుంచి 31వరకు చేపట్టబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ తెలిపారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహిచిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసనగా పాదయాత్ర చేపట్టామన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

ధర్మవరం అర్బన్: పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓ తిప్పేనాయక్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జీవనజ్యోతి పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాలను గురువారం ఆర్డీఓ తిప్పేనాయక్ పరిశీలించారు. విద్యార్థుల గదుల్లో వెలుతురు, తాగునీరు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.

ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

బత్తలపల్లి: హనుమాన్ విజయోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ఆంజనేయుని ఆలయంలో సీతారామ సమేత ఆంజనేయస్వామికి ఆకు పూజోత్సవం, వడమాలసేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ముదిగుబ్బ: పాతూరు ఆంజనేయస్వామి దేవాయలంలో గురువారం హనుమాన్ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారికి అర్చకులు రంగస్వామి సింధూర అర్చన, అభిషేకాలు, ఆకుపూజలు నిర్వమించారు.

ఎవరూ వలస వెళ్లొద్దు

బత్తలపల్లి: వలసల నివారణే ధ్యేయంగా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తున్నామనిడ్వామా పీడీ రామాంజనేయులు తెలిపారు. గురువారం ఈదుల ముష్టూరు గ్రామంలో 'అమృత్ సరోవర్' పనుల్లో భాగంగా చెరువులో పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. మార్చి 31వ తేదీ వరకు కూలీలకు రావాల్సిన వేతనాలను వారి ఖాతాలకు జమ చేశామన్నారు. ఈ వేసవి కాలం నుంచి రూ.257 నుంచి రూ.272కు కనీస వేతనాన్ని పెంచినట్లు తెలిపారు. జాబ్‌కార్డు పొందిన ప్రతి కూలీకి పనులు కల్పిస్తామన్నారు. ఏపీఓ కుందనం ఆదెప్ప జెఈ నాగార్జున, టెక్నికల్ అసిస్టెంట్ హేమావతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు ఉన్నారు.

ఇంటింటికీ వైద్య సేవలు ప్రారంభం


ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి


వైఎస్సార్ వీలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి
- పోతుకుంటలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

నల్లచెరువు: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణుల ముంగిటకే వైద్య సేవలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. అల్లుగుండులో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పేదలు ఉన్నత వైద్యం కోసం సుదూరంలో ఉన్న ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడేవారన్నారు. అలాంటివారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇంటి వద్దకే వైద్యులను పంపేలా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి మండంలోని పీహెచ్‌సీలకు ఇద్దరు డాక్టర్లు చొప్పున నియమించినట్లు పేర్కొన్నారు. ఒక డాక్టర్ పీహెచ్‌సీలో, మరో డాక్టర్ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తారన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలోనూ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను కూడా తీసుకొచ్చారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వైద్యాధికారి గనేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ప్రారంభం

ధర్మవరం రూరల్: పోతుకుంట గ్రామంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు పట్టణాల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. అలాంటివారికి ఇంటి వద్దనే వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. వైద్య సేవలు, మందులు, ఆహారం తదితర వాటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. అనంతరం మండలంలో వివిధ రోగాలతో బాధపడుతున్న వారి సంఖ్య, వైద్య సిబ్బంది, మందులు తదితర వాటిపై వైద్య సిబ్బందితో ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సిల్వియా సోలోమాన్, డాక్టర్ పుష్పలత, ఎంపీహెచ్ఈఓ శివయ్య, సర్పంచ్ అంగజాల నాగవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంగజాల రాజు, రామయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, వెంకటేశ్, కొండా, మణి, జయరాం, సురేంద్రరెడ్డి, నల్లపరెడ్డి, గవ్వల ప్రభాకర్, బాదుల్లా, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సిద్దరాంపురంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం కార్యమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ ఆస్పత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయగనర్‌లో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి అధ్యక్షతన విలేజ్ క్లినిక్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం 104 వాహనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ అనే కొత్త కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగా గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు. ఉన్న ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు.

సునీత హయాంలో 1,200 ఇళ్లు : టీడీపీ ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 1,200 ఇళ్లు మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. గతంలో ఆమె తాగు, సాగు నీరు గురించి కూడా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంలో కేవలం రాప్తాడు నియోజకవర్గానికి దాదాపుగా 30 వేల ఇళ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వాటిలో అన్ని ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నియోజకవర్గానికి 30 వేల ఇళ్లు ఎలా తెచ్చామంటే అడగగానే నో అని చెప్పని సీఎం ఉన్నందునే సాధ్యమైందన్నారు.

పుట్టపర్తి: ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశంలోనే వైద్య రంగంలో విప్లవమ జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి అన్నారు. బుక్కపట్నం మండలం సిద్దరాంపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం సర్పంచ్ రమణయ్య ప్రారంభించారు.

ఎన్పీకుంట: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మరికొమ్మదిన్నెలో వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఆసియా, ఎంపీడీఓ ఆదినారాయణ ప్రారంభించారు.

చెన్నేకొత్తపల్లి: ప్రభుత్వ ఆస్పత్రిలో ఫ్యామిలీ డాక్టర్ క్యార్యక్రమాన్ని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

తనకల్లు: ఈతోడులో ఎంపీడీఓ పూల నరసింహులు, వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ప్రారంభించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక


ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఎరికల వెంకటప్ప

కనగానపల్లి: వేపకుంటకు చెందిన టీడీపీ నాయకుడు ఎరికల వెంకటప్ప తన అనుచరులతో కలసి గురువారం అనంతపురంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ అమలుచేస్తున్న పథకాలు, నియోజక వర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఆయన తెలిపారు. నియోజక వర్గ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, కనగానపల్లి జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి, నాగముని, గంగుల సుధీర్‌రెడ్డి, రామలింగారెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

కనగానపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కనగానపల్లి జెడ్పీటీసీ మారుతీప్రసాద్ తెలిపారు. కనగానపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి, నాయకులు నాగముని, ప్రభాకర్‌తో కలసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో కలసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారంపై అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

అమడగూరు: అమడగూరు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అమడగూరు ఎస్సీ కాలనీకి చెందిన శివన్న (52) దుర్మరణం పాలయ్యాడు. గాజులపల్లి నుంచి వస్తున్న శివన్నను అమడగూరు నుంచి వచ్చిన బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

నేటి నుంచి పర్తియాత్ర

ప్రశాంతి నిలయం: జార్ఖండ్‌కు చెందిన సత్యసాయి భక్తుల మూడు రోజుల పర్తియాత్ర శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. 600 మందికిపైగా భక్తులు ప్రశాంతి నిలయం చేరుకుని మూడు రోజుల పాటు సత్యసాయి సన్నిధిలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 7న సత్యసాయి అష్టోత్తర నామస్మరణ, సత్యసాయికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం బాలవికాస్ విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించనున్నారు. 8న ఉదయం సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి చాలీసా పఠనం, సాయంత్రం నృత్య ప్రదర్శన ఉంటుంది. 9న హనుమాన్ చాలీసా పఠనం నిర్వహిస్తారు.